# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023

MAHABUBNAGAR
NARAYANPET

పేజీలు : 12
PAGES








కరివెన ప్రాజెక్టు వ్యూ

బీఆర్‌ఎస్ సర్'కారు' హామీ ఇచ్చిందంటే తప్పక నెరవేరుస్తుందన్న నమ్మకం ప్రజల్లో బలంగా ఉన్నది. అందుకు తగ్గట్లుగానే గత ఎన్నికల సమయంలో, జిల్లాలకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలన్నీ అమల్లోకి తీసుకొచ్చారు. ఈ మేరకు దేవరకద్ర నియోజకవర్గంలో పర్యటించి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలలో భాగంగా రూ.3,300 కోట్లతో కరివెన ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. పనులన్నీ దాదాపుగా పూర్తి కాగా.. త్వరలోనే కృష్ణాజలాలతో నింపనున్నారు. మక్తల్ నియోజకవర్గంలో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఎకరాలకు సాగునీరందించారు. నారాయణపేటకు వచ్చిన సమయంలో జిల్లాగా ఏర్పాటు చేస్తానని ప్రకటించి.. అమలు చేయడంతో ప్రగతి పరుగులు పెడుతున్నది. పీఆర్‌ఎల్‌లో భాగంగా కాల్వ పనులకు టెండర్లు పూర్తి కాగా.. త్వరలోనే జయమ్మ చెరువును కృష్ణాజలాలు చేరనున్నాయి.

*- నారాయణపేట/మూసాపేట/ఊట్కూరు, నవంబర్ 4*

- గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు
- రూ.3300 కోట్లతో కరివెనకు శ్రీకారం
- మక్తల్‌లో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు
- నారాయణపేటను జిల్లాగా చేసిన సీఎం కేసీఆర్
- త్వరలోనే జయమ్మ చెరువుకు కృష్ణాజలాలు
- సీఎం కేసీఆర్ రాకతో ప్రజల్లో నూతనోత్సాహం

సెంటర్ స్ప్రెడ్‌లో..

# నెరవేరిన సర్‌కారు హామీలు

ప్రజా ఆశీర్వాదం కోసం జననేత, గులాబీ బాస్ కేసీఆర్ రానున్నారు. సోమవారం మూడు జిల్లాల్లో నాలుగు సభలు హోరెత్తనున్నాయి. దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాలలో భారీ బహిరంగ సభలకు బీఆర్‌ఎస్ శ్రేణులు ఏర్పాట్లు చేశాయి. పెద్ద మొత్తంలో జనసమీకరణ చేపట్టి టూర్‌ను విజయవంతం చేసే పనిలో మంత్రులు, ఎమ్మెల్యేలు నిమగ్నమయ్యారు. కార్యక్రమాలు 'న భూతో.. నా భవిష్యత్' అన్న చందంగా నిర్వహించాలన్న పట్టుదలలో నేతలు ఉన్నారు. కాగా ఉమ్మడి జిల్లాలో ముఖ్యమంత్రి వరుస సభలతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్ పెరిగింది. ఇప్పటికే సీనియర్ నేతల చేరికతో కారు జోరు మీదుండగా.. ప్రతిపక్ష పార్టీలు మాత్రం స్పీడ్‌ను అందుకోలేక చతికిలబడ్డాయి. ఈ ఎన్నికల్లోనూ గత ఫలితాలు రావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు, నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

*- మహబూబ్‌నగర్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



# ప్రజా ఆశీర్వాదం కోసం..

సెంటర్ స్ప్రెడ్‌లో..

- మూడు జిల్లాలు.. నాలుగు సభలు
- రేపు జన నేత, సీఎం కేసీఆర్ రాక
- దేవరకద్ర, మక్తల్, నారాయణపేట, గద్వాలలో భారీ బహిరంగ సభలు




మక్తల్‌లో సిద్ధమవుతున్న సీఎం కేసీఆర్ సభావేదిక

- జన సమీకరణలో పార్టీ శ్రేణులు
- సీనియర్ నేతల చేరికతో కారుజోరు
- మరింత పెరిగిన ఎన్నికల వేడి

- కులమత బేధాలు లేకుండా పాలన
- అన్నివర్గాల సంక్షేమానికి కృషి
- పదేండ్లలో చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి
- కాంగ్రెస్ నేతలను నమ్మొద్దు
- బీకే రెడ్డి కాలనీని దత్తత తీసుకుంటా..
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి డాక్టర్ వీ.శ్రీనివాస్‌గౌడ్
- మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రచారం

8


బీకేరెడ్డి కాలనీలో ప్రచారానికి హాజరైన ప్రజలు

# అభివృద్ధే మా ధ్యేయం


కారుగుర్తుకు ఓటేయాలని భగరథ కాలనీలో రొట్టెలు చేస్తున్న మహిళను అభ్యర్థిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

రెండో రోజు
# ఏడు నామినేషన్లు

- కొల్లాపూర్‌లో బీరం తరపున దాఖలు
- జడ్చర్లలో ట్రాన్స్‌జెండర్ నామినేషన్
- వనపర్తి, నారాయణపేట, అలంపూర్‌లో స్వతంత్ర అభ్యర్థులు..

4

# నవాబ్‌పేట ఎస్సైకి రిమాండ్

- లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన పురుషోత్తం
- చంచల్‌గూడ జైలుకు తరలింపు

2